



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 304 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి బుధవారం 9 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## సీఎం రాకున్నా పర్లేదు, మంత్రులైనా చర్చకు రావాలి

- రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్
- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని విమర్శ
- అసెంబ్లీలో మైక్ ఇస్తే అక్కడే మాట్లాడతామన్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చెప్పినట్టుగానే చర్చ కోసం మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కు చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి తెలంగాణ భవన్ నుంచి ఆయన ప్రెస్ క్లబ్‌కు బయల్దేరడంతో హైదరాబాద్ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచిస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ, బోనస్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎంను ఎన్నోసార్లు ఆహ్వానించామని గుర్తుచేశారు. "అసెంబ్లీలో చర్చిద్దామంటే మాకు మైకు ఇవ్వరు. కనీసం ప్రెస్ క్లబ్‌లోనైనా చర్చకు రావాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉన్నారని తనకు తెలిసిందని, ఆయన హాజరుకాలేకపోతే మంత్రులనైనా చర్చకు పంపాలని కేటీఆర్ సూచించారు.

వివరాలు 2లో..




## బీఆర్ఎస్ నేతలు తీర్చుమార్చుకోకుంటే

# మళ్లీ అదే పరిస్థితి

- మహబూబాబాద్‌లో రూ.295 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అసెంబ్లీకి రమ్మంటే ప్రెస్ క్లబ్‌కు వెళ్తున్నారు: భట్టి విమర్శ
- ఆ అహంకారం వల్లే లోక్‌సభలో బీఆర్ఎస్‌కు సున్నా
- లక్ష కోట్లతో బీఆర్ఎస్ పాలకుల విఫల యత్నంపై ఫైర్



**మహబూబాబాద్ పెన్ పవర్:** ప్రజలకు ఏం చేశామనే అంశాలపై శాసనసభకు వస్తే చర్చిద్దామంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరితే భారత రాష్ట్ర సమితి నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సవాల్‌ను స్వీకరించాల్సిన పెద్దమనిషిని శాసనసభకు రాకుండా చేస్తూ వేరొకరు ప్రెస్‌క్లబ్‌కు వెళ్లి అవాకులు చవాకులు పేలుతున్నారని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. అలా మాట్లాడినందుకే భారత రాష్ట్ర సమితికి లోక్‌సభ ఎన్నికల్లో 'సున్నా' వచ్చిందని.. ఆ పార్టీ నేతలు తీరు మార్చుకోకుంటే మళ్లీ అదే పరిస్థితి తప్పదన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు కేసముద్రంలో రూ. 294.78 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన బహిరంగసభల్లో డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి 10 వేల ఎకరాలకూ నీళ్లివ్వలేదు**

భట్టి విక్రమార్క మాట్లాడుతూ

వివరాలు 2లో..

## ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డిపై హత్యాయత్నం కేసు పెట్టాలన్న అనిల్
- తనను కూడా జైలుకు పంపాలని చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..



## తెలంగాణ వాటా యూరియాను సకాలంలో పంపండి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాను సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం (జూలై 8) కేంద్ర మంత్రి నడ్డాను ఆయన నివాసంలో కలిశారు సీఎం రేవంత్. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్ – జూన్ మధ్య రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని

వివరాలు 2లో..

## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్
- ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ
- మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల

వివరాలు 2లో..

## భారత నర్సుకు జులై 16న యెమెన్ లో మరణశిక్ష

- యెమెన్‌లో హత్య కేసులో భారత నర్సుకు ఉరిశిక్ష ఖరారు
- కేరళకు చెందిన నిమిష ప్రియకు జులై 16న శిక్ష అమలు
- పాస్‌పోర్ట్ ఇవ్వలేదనే కోపంతో యెమెన్ పౌరుడి హత్య
- మత్తుమందు డోస్ ఎక్కువై యెమెన్ పౌరుడి మృతి
- ప్రస్తుతం హౌతీ మిలిటెంట్ల చేతిలో నిమిష ప్రియ కేసు!

**హైదరాబాద్ పెన్ పవర్:** యెమెన్‌లో ఓ హత్య కేసులో దోషిగా తేలిన భారత నర్సు నిమిష ప్రియకు మరణశిక్ష అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల జులై 16న ఆమెకు ఉరిశిక్షను అమలు చేయనున్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామంతో

వివరాలు 2లో..



## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- భద్రాచలం ఈవో రమాదేవిపై దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం
- దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని స్ట్రాంగ్ వార్నింగ్
- ఏపీలోని పురుషోత్తపట్నంలో భూ ఆక్రమణలను అడ్డుకున్న ఈవో
- గ్రామస్థుల దాడిలో స్పృహ కోల్పోయిన ఈవో రమాదేవి
- విషయంలో జోక్యం చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి విజ్ఞప్తి
- భద్రాచలం ఆసుపత్రిలో ఈవోకు కొనసాగుతున్న చికిత్స



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈవోలపై దాడులు

వివరాలు 2లో..

## కేటీఆర్ ఒక బచ్చా

### అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు

- లక్షల కోట్ల అవినీతితో వచ్చిన అహంకారం కేటీఆర్ ది అన్న అద్దంకి
- దోపిడీ చేసిన వాళ్లను అరెస్ట్ చేస్తే తప్పేంటని ప్రశ్న
- ఫోన్ ట్యాపింగ్ లేకపోతే కాంగ్రెస్‌కు 100 సీట్లు వచ్చేవని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రైతుల సమస్యలు, ప్రభుత్వ హామీలపై చర్చకు రావాలంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విసిరిన సవాల్.. తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సవాల్ మేరకు ఈ ఉదయం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్న కేటీఆర్, ముఖ్యమంత్రి కోసం ప్రత్యేకంగా ఒక ఖాళీ కుర్చీని ఏర్పాటు చేసి నిరీక్షించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, చర్చలకు అసలైన వేదిక అసెంబ్లీ అని, దమ్ముంటే అక్కడికి రావాలని ప్రతిసవాల్ విసిరారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

# మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో..



## చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారు: జగ్గారెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో అని, ఆయన ఒక చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చర్చకు పిలిచే స్థాయి కేటీఆర్‌కు లేదని అన్నారు.మంగళవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రశ్నించారు. "మేమంతా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్షేత్రస్థాయి నుంచి నాయకులుగా ఎదిగాం. కేటీఆర్ తన తండ్రి సీటిస్తే నేరుగా ఎమ్మెల్యే అయ్యారు. ఆయనెప్పుడైనా సర్పంచ్‌గా గెలిచారా? జడ్పీటీసీగా

వివరాలు 2లో..

- మా రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ జీరో
- ముఖ్యమంత్రి రేవంత్‌తో చర్చించే స్థాయి కేటీఆర్‌కు లేదు
- కేటీఆర్ సర్పంచ్‌గానైనా గెలిచారా అని ప్రశ్న
- పదవి పోగానే కేటీఆర్ అల్లాడిపోతున్నారని వ్యాఖ్యలు
- గాడిదలు లాంటి మాటలంటే సహించేది లేదని హెచ్చరిక
- కేటీఆర్ విమర్శలు ఆపితే మేమూ ఆపేస్తామన్న జగ్గారెడ్డి

## ఎడిటర్ వ్యూ

# హీటెక్కిన తెలంగాణ రాజకీయాలు.. స్థానిక ఎన్నికల కోసమేగా?

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

**ఢిల్లీకి మూటలంటూ...**

అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు.

**చెల్లి ఎపిసోడ్ తో ఫ్రస్టేషన్ లో...**

అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

# తెలంగాణ వాటా యూరియాను సకాలంలో పంపండి

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా నడ్డా దృష్టికి తెచ్చారు సీఎం రేవంత్.

రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం, వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న సమయంలో యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. జులై నెలకు సంబంధించి దేశీయంగా ఉత్పత్తయిన యూరియా 63 వేల మెట్రిక్ టన్నులు, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని వివరిస్తూ వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే, తెలంగాణకు దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను పెంచాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య కూడా పెంచాలని కోరారు.

# కేటీఆర్ ఒక బచ్చా

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి పాలనపై కనీస అవగాహన లేదని, ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని విమర్శించారు. "సీఎం సవాల్‌ను స్వీకరించి మేం వస్తే, ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. కనీసం మంత్రులనైనా పంపుతారని ఆశించాం. తెలంగాణ నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు తరలిపోతున్నాయి. చర్చకు వచ్చే దమ్ములేనప్పుడు సవాళ్లు విసరొద్దు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

మరోవైపు కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్‌ను "ఓ బచ్చా" అని సంబోధిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి ఆయనకు అర్హత లేదని విమర్శించారు. "లక్షల కోట్ల అవినీతితో వచ్చిన అహంకారం కేటీఆర్‌ది. ఉద్యమకారులను అర్ధరాత్రి అరెస్టు చేసిన మిమ్మల్ని, దోపిడీ చేసిన మిమ్మల్ని అరెస్టు చేస్తే తప్పేంటి? దమ్ముంటే ముందు కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురా. మీ ఫోన్ ట్యాపింగ్ బాగోతాలు లేకపోతే కాంగ్రెస్‌కు వంద సీట్లు వచ్చేవి" అని దయాకర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

ఇదే సమయంలో అసెంబ్లీకి చేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. బీఆర్ఎస్ నేతలు చర్చకు రాకుండా పారిపోతున్నారని ఆరోపించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు జమ చేశామని, సంక్షేమంపై అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. సభ నిర్వహణకు కేసీఆర్‌తో లేఖ రాయించాలని డిమాండ్ చేశారు. సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది.

# సీఎం రాకున్నా పర్లేదు, మంత్రులైనా చర్చకు రావాలి

- మొదటి పేజీ తరువాయి

సీఎంకు వీలైన మరో తేదీ, ప్రదేశం చెప్పినా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తమ మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇస్తే అక్కడే చర్చించడానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు.

# ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

నెల్లూరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని హత్య చేసేందుకే ఆయన ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. సుమారు 200 మంది మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారని, ఈ ఘటన వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నారని ఆయన ఆరోపించారు.

ఈ ఘటనపై ప్రసన్నకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కలిసి జిల్లా ఏఎస్పీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రసన్నను హతమార్చేందుకే 200 మందికి పైగా దుండగులు పెద్ద పెద్ద మారణాయుధాలతో ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన తల్లి షాక్‌కు గురయ్యారు. ఆమెకు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారు?" అని అనిల్ ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డితో పాటు వారి అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు."నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు. నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. క్వార్ట్జ్ విషయంలో నన్ను జైలుకు పంపిస్తే, నా తర్వాత మొదట జైలుకు వెళ్లేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే" అంటూ అనిల్ కుమార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కూడా మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్ రెడ్డిని అంతం చేయాలనే పథకంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించా రు. దేవుడి దయవల్లే ఆయన ప్రాణాలతో బయటపడ్డారని, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెరలేపారని ఆయన విమర్శించారు.

# మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో..

- మొదటి పేజీ తరువాయి

గెలిచారా? రాజకీయాల్లోని కష్టనష్టాలు, ఒడిదుడుకులు ఆయనకు ఎలా తెలుస్తాయి?" అని జగ్గారెడ్డి నిలదీశారు.

కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ నేతలను "గాడిదలు" అంటూ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. "మీరు మమ్మల్ని ఒక మాట అంటే మేము పది మాటలు అంటాం. మీరు ముఖ్యమంత్రిని దూషించడం ఆపేస్తే, మేము కూడా ప్రతి విమర్శలు ఆపేస్తాం" అని స్పష్టం చేశారు.

18 నెలలు అధికారం లేకపోయేసరికి కేటీఆర్ గట్టున పడ్డ చేపలా కొట్టుకుంటున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. సోదరి కవిత అరెస్టు వ్యవహారంతో ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, అందుకే తరచూ విదేశీ పర్యటనలకు వెళుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కేటీఆర్ బాగా అధ్యయనం చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ నేతలు తీర్చుమార్చుకోకుంటే

# మళ్లీ అదే పరిస్థితి

- మొదటి పేజీ తరువాయి

రైతులకు అన్యాయం చేశామంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని.. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం అన్యాయం చేసినట్లా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేయటం అన్యాయం చేసినట్లా.. పండించిన పంటకు రూ.500 బోనస్ ఇవ్వటం తప్పవుతుందా..? అని నిలదీశారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ వాటాల విషయంలో ముఖ్యమంత్రి ఇటీవలే అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని.. నీళ్ల విషయంలో ఎప్పుడైనా, ఎక్కడైనా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను మరిచి అప్పట్లో కేసీఆర్ మాట్లాడారన్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి పట్టుమని పది వేల ఎకరాలకు నీళ్లివ్వని వారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**ప్రజలపై ప్రేమ ఉన్నట్లు వారు నటిస్తున్నారు: మంత్రులు**

ఆరుగురు మంత్రులు రెండు బహిరంగ సభల్లో పాల్గొనటం..తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగాలు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సభలను తలపించాయి. ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను మంత్రులంతా వివరిస్తూ.. ఇందిరమ్మ పాలన, ప్రజాపాలనకు మద్దతుగా నిలవాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వ్యక్తులను నిలబెడతాం.. మీరంతా ఒకతాటిపైకి వచ్చి భారీ మెజారిటీలతో గెలిపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఉనికి చాటుకోవడానికే భారత రాష్ట్ర సమితి నేతలు పేదలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారన్నారు. అన్నివర్గాల సంక్షేమం, పేదల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని.. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి స్వగ్రామం ఇక్కడే ఉండటం..ప్రస్తుతం ఆయన కీలక పదవిలో ఉండటంతో ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి రూ.400 కోట్ల వరకు నిధులు కేటాయింపు జరిగేలా చూశారని మంత్రులు సభలో చెప్పారు.

# భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

చేయడం సరికాదని, ఇలాంటివి పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచలం దేవాలయ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి గ్రామస్థులు కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం కావడంతో, మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఉన్న ఈ భూముల వివాదాన్ని పరిష్కరించి, ఆలయ ఆస్తులను కాపాడాలని కోరారు.

## భారత నర్సుకు జులై 16న

# యెమెన్ లో మరణశిక్ష

- మొదటి పేజీ తరువాయి

ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన 37 ఏళ్ల నిమిష ప్రియ, యెమెన్‌లో నర్సుగా పనిచేస్తున్నారు. 2017లో తలాల్ అబ్దో మెహదీ అనే యెమెన్ పౌరుడిని ఆమె హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన పాస్‌పోర్ట్‌ను తలాల్ ఇవ్వకుండా దాచిపెట్టడంతో, దానిని తిరిగి పొందేందుకు అతడికి మత్తుమందు ఇచ్చారని కోర్టు విచారణలో తేలింది. అయితే, మత్తుమందు మోతాదు ఎక్కువ కావడంతో తలాల్ ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత, నిమిష తన సహోద్యోగి హనన్ సహాయంతో మృతదేహాన్ని ముక్కలుగా చేసి నీటి ట్యాంకులో పడేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

ఈ కేసులో 2018 జూన్‌లోనే స్థానిక కోర్టు ఆమెను దోషిగా నిర్ధారించి, మరణశిక్ష విధించింది. అప్పటి నుంచి ఈ కేసుపై భారత ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ విషయంపై సంబంధిత వర్గాలు ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "నిమిష ప్రియకు మరణశిక్ష పడినప్పటి నుంచి మేం ఈ కేసును నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులు, ఆమె కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నాం" అని తెలిపారు.

ప్రస్తుతం నిమిష ప్రియ నిర్బంధంలో ఉన్న సనా నగరం హౌతీ మిలిటెంట్ల నియంత్రణలో ఉన్నందున, ఈ కేసు వ్యవహారాలను వారే పర్యవేక్షిస్తున్నారని యెమెన్ రాయబార కార్యాలయం గతంలో స్పష్టం చేసినట్లు పీటీఐ వార్తా సంస్థ నివేదించింది.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత

టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- మొదటి పేజీ తరువాయి

ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో దివంగత నేత వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు





**గాజువాక పెన్ పవర్, జూలై 08:** పెద్ద గంట్యాడ జంక్షన్ వద్ద 75 వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 100మంది నిరుపేద మహిళలకు దేవన్ రెడ్డి చేతుల మీదగా చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది దేవన గారు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 2003 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా నుండి ఇచ్ఛాపురం జిల్లా వరకు పాదయాత్ర చేసి ఈ యొక్క రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకొని ఒకసారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రజలు కోరడం జరిగింది 2004లో ముఖ్యమంత్రిగా ప్రజల అవకాశం ఇచ్చారు నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో పెట్టలేని కూడా హామీలు నెరవేర్చి డ్వాక్రా రుణమాఫీ గాని, వృద్ధుడికి పెంక్షన్లో, రెండు రూపాయలకే కిలో బియ్యం, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు 50% ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది, అలాగే కాంట్రాక్టర్ లేబర్ వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అనేక సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజల హృదయాల్లో నిలిచారు వాళ్ల తనయుడు 2019 నుండి 2024 వరకు ఈ యొక్క ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటా ఏడాది పూర్తయినప్పటికీ ఈ రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి దుర్మార్గమైన రాక్షస పాలన పరిపాలన అందిస్తూ దాన్ని మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాజువాక నియోజవర్గం అన్ని వార్డులో కూడా ఇంటింటా ప్రచారం చేయాలని అన్నారు

ఈ యొక్క కార్యక్రమంలో గొందేశి శ్రీనివాస్ రెడ్డి,మరుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, గొం దేశ వెంకటరమణారెడ్డి, పెద్దరెడ్డి, వెంపాడ అప్పారావు, పెట్లా రెడ్డి, ములకలపల్లి వెంకటేష్,గొందేశి సుమన్ రెడ్డి టేకటి శ్రీను, వాసు అప్పల రెడ్డి, గేదల మధుసూదన్, నమ్మి సింహాద్రి, మొల్లి ఆనంద్, గొందేశి కొంచయ్య రెడ్డి, కోరుబిల్లి అప్పారావు,గొందేశి నాగిరెడ్డి,గొందేశి అప్పల రెడ్డి, వానపల్లి ప్రసాద్, పెద్దాడ కనకరాజు, కుర్రం దాస్ వంశీ , తిప్పల గురునాథ్, వెంపాడ ఆనంద్ రెడ్డి, వెంపాడ పెంటయ్య రెడ్డి, గెద్దాడ అప్పలరాజు, చెన్నారావు , తదితరులు పాల్గొన్నారు

# ఆటో, జీప్ డ్రైవర్లకు అవగాహన కల్పించిన సీఐ వి. వరప్రసాద్





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఆటో మరియు జీప్ డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ వి. వరప్రసాద్ మరియు ఎస్సై అప్పలసూరి పాల్గొన్నారు. సమావేశంలో డ్రైవర్లందరిని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని పోలీసులు గుర్తుచేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వంటి ముఖ్యమైన పత్రాలు కలిగి ఉండటం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు ఆర్థికంగా ఎంత సహాయం అందుతుందో వివరంగా వివరించారు. ఈ పత్రాలు లేకపోతే బాధిత కుటుంబాలు ఎంత కష్టాల్లో పడతాయో డ్రైవర్లకు వివరించారు. ఇలాంటి సమావేశం నిర్వహించడానికి ప్రధాన కారణంగా డ్రైవర్ల వాహనాలలో గంజాయి లేదా ఇతర నిషేధిత పదార్థాల రవాణా జరగకుండా చూడడం అనే విషయాన్ని స్పష్టం చేశారు. తమ వాహనాలలో గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రైవర్లపై క్రిమినల్ కేసులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని కూడా ఈ సందర్భంగా పరిశీలిస్తున్నారు. ఇకపై ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించకూడదని, ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లదేనని సీఐ వరప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ వరప్రసాద్, ఎస్సై అప్పలసూరి,ఆటో,జీప్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా డ్రైవర్లలో చట్టపరమైన అవగాహన పెరిగే అవకాశముందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెకు ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు.

- నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలి - ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



**హుకుంపేట పెన్ పవర్ జూలై8** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం

నేడు జరగనున్న అఖిలభారత సమ్మెకు కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా కార్యకర్తల సమావేశంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి కాపుల కృష్ణారావు గిరిజన మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి హుకుంపేట మండలం వైస్ ఎంపీపీ సూడి పల్లి కొండలరావుతో కలిసి పిలుపునిచ్చారు.

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 44 కార్మిక హక్కులు చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చిందని దీని ద్వారా కార్మిక వర్గానికి అణిచి ఉంచే సాధనంగా కేంద్ర ప్రభుత్వం ఉపయోగిస్తుందని సంఘం పెట్టుకునే హక్కు ధర్నా చేసే హక్కు నిరసన తెలిపే హక్కు సమ్మె చేసే హక్కు కార్మిక వర్గానికి లేకుండా చేస్తుందని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని తక్షణమే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిహెచ్ డబ్ల్యు లకు ఆశలుగా గుర్తించి ఆశలతో సమానమైన వేతనాలు చెల్లించాలని ఆదివాసి ప్రాంతంలో పనిచేస్తున్న ఐటీడీఏ కార్మికులు అంగన్వాడి ఆశ మిడ్డే మిల్స్ వీఆర్ఏలను ఆసుపత్రి ప్రభుత్వ పాఠశాలల సానిటేషన్ల వర్కర్లను ఆసుపత్రి ఈఎంఆర్ఐ గురుకులం పాఠశాల కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులను కనీస వేతనం 26000 చెల్లించాలని పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీతభత్యాలు పెంచాలని ఆంధ్ర రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి కనీస వేతన చట్టం సవరణ చేయకపోవడం అత్యంత దుర్మార్గమని కూటమి ప్రభుత్వం తక్షణమే కనీస వేతన చట్టం సవరణ

చేయాలని డిమాండ్ చేశారు, రేపు జరిగే అఖిల భారత సమ్మెలో కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ.





జిల్లా ఉపవైద్యాధికారి. డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి.

**గుమ్మ లక్ష్మీపురం జులై 8. పెన్ పవర్.** మండలంలో గల దుడ్డుఖల్లు,రేగడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలను మంగళవారం నాడు,జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి ఆకస్మికంగా తనికిచేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్లో మలేరియా జ్వరాలు అధికమిస్తున్న నేపథ్యంలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకొనుటకు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆమె ఆదేశించారు.అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి,వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు,గర్భిణీలకు రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని,అబా ఐడి క్రియేట్ చేయాలని సిబ్బందిని సూచించారు.అదేవిదంగా ప్రతి ఇంటికి వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించి,మలేరియా పాజిటివ్ వచ్చిన రోగికి ప్రతిరోజు మందులు తీసుకునే విధంగా చూడాలిని ఆమె అన్నారు.అంతేకాకుండా,సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు అన్ని స్కూలలో చదువుతున్న విద్యార్థులకు చేయాలని,పాజిటివ్ వచ్చిన వ్యక్తికు ప్రతి నెల రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు :-డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ స్వాతి,డాక్టర్ శంకర్, తదితర,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి యొక్క 77వ జయంతిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపాయి.ఈ వేడుకలు వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మండల ఎంపిపి బోయిన కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి ప్రజానుభావ పథకాలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, 'అమ్మఒడి', 'రైతు భరోసా', పెన్షన్ల పెంపు, 'వైఎస్సార్ చేయూత' వంటి పథకాలతో ప్రజల మనసులు గెలుచుకున్న విషయాన్ని పలువురు నేతలు ప్రస్తావించారు.జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం కేక్ కట్ చేసి, స్థానిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి లోత దేముడు, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మాజీ జడ్పీటీసీ మచ్చాల మత్స్యరాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు వనపల రాజేష్, క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షులు వసుపరి తిమోతి, జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, దామనపల్లి సర్పంచ్ మరియు వైసీపీ జిల్లా కోశాధికారి కుందేరి రామకృష్ణ, లకవరపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, ఎంపిటిసి మొట్టడం సత్యనారాయణ, రింతాడా ఎంపిటిసి ఈశ్వరమ్మ, దేవరపల్లి ఎంపిటిసి కృష్ణ మూర్తి, జిల్లా యువత విభాగం అధ్యక్షులు లమ్మసింగి రమేష్, మాజీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, కోఆప్షన్ మెంబెర్ దావీదు, మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ మజీద్, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, మరియు పలువురు మండల సీనియర్ నాయకులు కంకిపాటి శ్రీరాములు, పాతును లక్ష్మణ్,లొంజా గణపతి, పిండి రామకృష్ణ, కంకిపాటి నారాయణ, పాంగి చంద్రరావు,కొర్ర కృప, సోబోయి రామ్మూర్తి, పోతురాజు గంగరాజు, దేవ సహాయం,శాంతిరాజు పాల్గొన్నారు.వివిధ పంచాయతీల నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెదవలస టెంట్ల వీధిలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని పెదవలస పంచాయతీ పరిధిలోని టెంట్ల వీధి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీవో రాంప్రసాద్ నాయకత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీవో రాంప్రసాద్ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా రైతులకు పొందే ప్రయోజనాలను గురించి వివరించారు. చెట్ల పెంపకానికి అవసరమైన వనరులను మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పొందవచ్చునని ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్, వార్డు సభ్యులు త్రినాధ్, ఎంపీటీసీ సభ్యురాలు పసుపులేటి నాగమణి, మండల పీసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, టిడిపి సీనియర్ నాయకులు పంద్ర నూకరాజు, మామిడి నాగేంద్ర, గిరిప్రసాద్, శరబన్న పాడల్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, రైతులు మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్థులలో విస్తృత స్పందనకు గురైంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపడుతున్న ఈ చర్యలు ప్రజలలో చైతన్యం నింపుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. 76వ జయంతి వేడుకలు.



**హుకుంపేట పెన్ పవర్ జూలై8.** అలు సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి దిగువంతనేత.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులు అర్పించారు . తదుపరి కేక్ కటింగ్ చేసి. కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. తదుపరి మాజీ ముఖ్యమంత్రివర్యులు. అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని. ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన ఆశాజ్యోతి ని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇంకా ఆయన చేసిన కార్యక్రమాలు మరియు సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు అలాగే ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో. వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, బత్తిరి. రవిప్రసాద్, అల్లూరి జిల్లా నియోజకవర్గం వర్గం మహిళా అధ్యక్షులురాలు, %డ%సర్పంచ్ పూర్ణిమ, జిల్లా జనరల్ సెక్రటరీ గండేరు. చిన్నసత్యం, ఉపాధ్యక్షులు, కాకరి వెంకటరావు, చినేశ్వరావు, కాసులమ్మ శివాజీ సాలమాన్, వెంకట్, సూరిబాబు రేగం రమేష్, రేగం శివరామకృష్ణ మరియు సర్పచులు, ఎంపీటీసీ లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# దివంగత నేత వైయస్సార్ 76వ జయంతి వేడుకలు





**గాజువాక: పెన్ పవర్ జూలై 08:** జీవీఎంసీ 65 వార్డు కాకతీయ జంక్షన్ లో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలు 65వార్డు వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా 64 వార్డు వైసీపీ అధ్యక్షుడు ధర్మాల శ్రీను గారు 65 వార్డు వైసీపీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు విచ్చేశారు. వైయస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఆరోగ్య శ్రీ , ఫీజు రియంబర్స్మెంట్ , ఉచిత విద్యుత్ వంటి పలు పథకాల తో నేటికి కూడా ప్రజల గుండెలో చిరస్తాయి గా నిలిచిపోయారు అనీ ప్రశంసించారు. కార్యక్రమం కేక్ కటింగ్ చేసిన తర్వాత మహిళల కు మొక్కలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు నాగిశెట్టి శ్రీను , ఇరోతి గణేష్, రఘు , పప్పుల పుష్ప, జాగరపు అర్జున్ ,జానా సతీష్, తారక్, సంపత్, పోలీస్ శ్రీను,తేరుకుటి రాంబాబు, పాలపాల రాంబాబు, విఘ్నేష్, అనిల్,భూలోక, ఆర్మీ రాజు, నవీన్, ఆర్మీ సతీష్,నాయుడు, పవన్ గణేష్, వంశీ, గోవింద్, సలది సత్తిబాబు , బారూవ శ్రీను,అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# హైదరాబాద్ లో బాంబు బెదిరింపు మెయిల్స్... పలు ప్రాంతాల్లో తనిఖీలు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో బాంబు బెదిరింపుల కలకలం... పలు ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు మెయిల్స్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గవర్నర్ నివాసం రాజ్ భవన్, పాత బస్తీలోని సిటీ సివిల్ కోర్టు, జింఖానా క్లబ్, సికింద్రాబాద్ సివిల్ కోర్టులలో బాంబులు పెట్టినట్లు మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. దుండగులు కోర్టులనే లక్ష్యంగా చేసుకున్నట్లు స్పష్టం అవుతోంది.సిటీ సివిల్ కోర్టులో కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేశారు. కాగా, అన్నా వర్సిటీ పూర్వ విద్యార్థుల పేరుతో మంగళవారం తెల్లవారుజామున 3.43 గంటలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి మెయిల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. సివిల్ కోర్టు, జడ్జిల చాంబర్లతో పాటు జింఖానా క్లబ్ లో నాలుగు ఆర్డీఎక్స్ బేస్డ్ ఐఈడీలు పెట్టినట్లు అబిదా అబ్దుల్లా ఎట్ హాట్ మెయిల్.కామ్ నుంచి సిటీ సివిల్ కోర్ట్, జింఖానా క్లబ్ అధికారులకు మెయిల్ వచ్చింది.ఈ-మెయిల్‌లో ఆగంతకుడు తీవ్రమైన, విచిత్రమైన ఆరోపణలు చేశాడు. 2021లో డీఎంకే సర్కారు మీడియాను ప్రభావితం చేసుందుకు కుట్రలు పన్నిందని ఆరోపించాడు. కొందరు జర్నలిస్టులపై చిన్నారులను అడ్డం పెట్టుకుని మానసికంగా, శారీరకంగా వేధించారని బలవంతంగా డ్రగ్స్ కూడా ఇచ్చారని పేర్కొన్నారు.కాగా, గత కొన్నేళ్లుగా దేశంలోని ప్రధాన నగరాల్లో బాంబు బెదిరింపుల కలకలం వస్తున్న సంగతి తెలిసిందే. బెంగళూరు, ఢిల్లీలో ఈ తరహా బెదిరింపులు వచ్చినా అవి ఉత్తుత్తివే అని తేలింది. ఇప్పుడు హైదరాబాబాద్ లోనూ బెదిరింపులు వచ్చాయి. అయితే, గతంలోని పరిణామాల రీత్యా పోలీసు అధికారులు హై అలర్ట్ అయ్యారు.

# కేటీఆర్ నువ్వు.. మనిషివేనా? : మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.. మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నాయకుడు కేటీఆర్ పై నిప్పు లు చెరిగారు. "అసలు నువ్వు మనిషివేనా?" అని ఆమె నిలదీశారు. "నువ్వు నిజంగా మనిషివైతే, నీకు కళ్ళు సక్కగా కనపడితే ములుగులో పోలీస్ రాజ్యం ఎక్కడ నడుస్తోందో చెప్పు" అని కేటీఆర్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "నువ్వు నీ పార్టీ అబద్దాల పునాదులపై పుట్టకపోతే పోలీసు రాజ్యం ఎక్కడ ఉందో చూయించు" అని సవాల్ రువ్వారు.కేటీఆర్ తనపై అనవసరంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని.. 2023 నుంచి 2025 వరకు బీఆర్ ఎస్ కార్యకర్తల మీద ములుగు పోలీసులు ఎన్ని కేసులు పెట్టారో చెప్పాలని సీతక్క ప్రశ్నించారు. కరోనా సమయంలో సొంత నియోజకవర్గాల్లో కూడా బీఆర్ఎస్ మంత్రులు, నాయకులు ప్రజలకు సేవ చేయలేదన్న ఆమె.. తాము ప్రజలకు చేరువ అవుతుంటే.. చూడలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు బీఆర్ ఎస్‌ను ఛీ కొడుతున్నారని.. అందుకే ఇలా తమపై మాటలతో దాడులు చేస్తున్నారని విమర్శించారు.

"అడవిబిడ్డ అయిన సీతక్కను టార్గెట్ చేస్తే మీకు ఏం వస్తది?. నిజాలు చూసి.. తెలుసుకుని మాట్లాడితే మంచిది. లేకపోతే.. మా అనుచరులే నీకు తగిన బుద్ధి చెబుతారు" అని సీతక్క వ్యాఖ్యానించారు. మరోవైపు.. కేటీఆర్ .. సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. కేటీఆర్ స్థాయి వేరని.. రేవంత్ స్థాయికి ఆయన ఏమా త్రం తగరని నాయకులు వ్యాఖ్యానించారు. హద్దులు మీరితే తగిన విధంగాబుద్ధి చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ నివేదిక వచ్చేసింది!

**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ దిగ్భ్రాంతికర విమాన ఘటనలో విమానంలో ఉన్న 242 మందిలోనూ 241 మంది మృతి చెందగా.. స్థానికంగా ఉన్నవారు 19 మంది మరణించారు. ఈ సమయంలో ఏఏఐబీ ప్రాథమిక నివేదిక వచ్చినట్లు



తెలుస్తోంది.అవును... అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న దిగ్భ్రాంతికర విమాన ప్రమాద ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో... ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు ఆధారంగా ప్రాథమిక నివేదిక రూపొందించింది.

ఈ క్రమంలో... దాన్ని తాజాగా కేంద్ర పౌర విమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. అయితే ప్రస్తుతానికి ఈ నివేదికలో ఏ విషయం ఉందనేది మాత్రం అధికారులు బయటపెట్టలేదు. ఈ వారాంతంలో ఆ నివేదికను మీడియాకు విడుదల చేసే అవకాశమున్నట్లు చెబుతున్నారు.బ్లాక్ బాక్స్ లోని డేటా, కాక్ పిట్ వాయిస్ రికార్డర్, మేడే కాల్, చివరి నిమిషంలో సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు మొదలైన అంశాలతో ఈ ప్రాథమిక నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ నివేదికతో నాడు జరిగిన ఆ దిగ్భ్రాంతికర ప్రమాదానికి గల కారణాలపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది! కాగా... ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఈ ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే! ఈ కమిటీలో ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు.

# 67 మంది ప్రాణాలు కాపాడిన శునకం

**హైదరాబాద్ పెన్ పవర్:** హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో చోటుచేసుకున్న ఒక సంఘటన మానవతా చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా నిలిచింది. సియతి గ్రామంలో ఒక శునకం చేసిన హెచ్చరికతో నిండు గ్రామం ప్రాణాలతో బయటపడింది. ప్రకృతి ప్రకోపాలు ఎప్పుడు వస్తాయో తెలియకపోయినా, కొన్నిసార్లు జంతువులు మనుషులకు అందని సంకేతాలను గ్రహించి ముందస్తు హెచ్చరికలు ఇస్తాయని ఈ సంఘటన నిరూపించింది.

**విపరీత వర్షాలు, ప్రాణాంతక పరిస్థితులు**

మండి జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్నాయి. జూన్ 30 అర్ధరాత్రి సమయంలో సియతి గ్రామంలో ఒక కొండచరియ ఒక్కసారిగా విరిగిపడింది. సరిగ్గా అదే సమయంలో గ్రామంలోని ఒక భవనంలో రెండో అంతస్తులో నిద్రిస్తున్న ఒక కుక్క భయంకరంగా అరవడం ప్రారంభించింది. ఆ శబ్దానికి దాని యజమాని మేల్కొని పైకి వెళ్లగా, గోడలు పగిలినట్లు కనిపించాయి. అంతేకాకుండా, ఇంట్లోకి వరదనీరు ప్రవేశించడం మొదలైంది.

**ఒక్క కుక్క అరుపుతో గ్రామస్థుల రక్షణ**

కుక్క హెచ్చరికను తేలికగా తీసుకోకుండా యజమాని అప్రమత్తమయ్యాడు. వెంటనే కుక్కను తీసుకుని కిందికి వచ్చి, ఇతర గ్రామస్థులను కూడా లేపి, వారందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించాడు. కొద్ది నిమిషాల్లోనే కొండచరియ విరిగిపడి గ్రామంలోని అనేక ఇళ్లను పూర్తిగా ధ్వంసం చేసింది. అయితే, కుక్క అరుపుతో అలర్ట్ అయిన మొత్తం 63 మంది ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటనలో కొన్ని ఇళ్లు మాత్రమే దెబ్బతినకుండా ఉండగా, మిగతావన్నీ నాశనమయ్యాయి. ప్రస్తుతం ఆ గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనా దేవి ఆలయంలో తాత్కాలిక ఆశ్రయం పొందుతున్నారు. అనేక మంది తమ ఆస్తులు కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కొందరికి అధిక రక్తపోటు సమస్యలు కూడా తలెత్తాయి. అయినప్పటికీ, ఆ కుక్క అరుపుతో ప్రాణాలతో బయటపడినందుకు తాము కృతజ్ఞతలతో నిండిపోయామని వారు అంటున్నారు.

**మండి జిల్లాలో మరో విపత్తు**

మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలో ఉన్న ఒక కోఆపరేటివ్ బ్యాంక్ కూడా వరదలతో పూర్తిగా మునిగిపోయింది. బ్యాంకులో ఉన్న బంగారం, నగదు, ఇతర విలువైన వస్తువుల స్థితిగతులు ఇంకా తెలియరాలేదు. వాటిని దొంగల నుంచి రక్షించేందుకు గ్రామస్థులు వంతుపాటు రక్షణ చర్యలు చేపట్టారు.

**వర్షాల ఉధృతి కొనసాగుతుంది**

ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు వరదల కారణంగా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. పది జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరికొన్ని రోజులు వర్షాలు కొనసాగనున్నట్లు అధికారులు హెచ్చరించారు.

**ఒక శునకం చేసిన అద్భుతం**

ఒక శునకం చేసిన హెచ్చరిక ఒక గ్రామాన్నే కాపాడింది. జంతువులు మనకంటే ముందే ప్రమాదాలను గుర్తించగలవని మరోసారి నిరూపితమైంది. ఆ కుక్క చేసిన సహాయాన్ని ఆ గ్రామస్తులు ఎన్నటికీ మర్చిపోలేరు. ఒక్కసారి ఆ అరుపు వినకపోయినా, పరిస్థితి ఎంత దారుణంగా మారేదో ఊహించలేం. ఈ సంఘటన మనకు మరోసారి చెబుతోంది. ప్రకృతితో పాటు మనం జంతువుల సంకేతాలను కూడా గౌరవించాలి.



# మేటర్ సీరియస్.. దేశ వ్యతిరేక పోస్టులపై ఎన్ఐఏ సరికొత్త వ్యూహం ఇదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పలు చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ, గ్యాంగ్ స్టర్ గోల్డీ బార్ వంటి వారి వీడియోలపైనా నిషేధం విధించింది. ఈ సమయంలో సరికొత్త వ్యూహాలతో వీటి కట్టడికి నిర్ణయాలు తీసుకోనుంది!అవును... దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక కంటెంట్ ను పోస్ట్ చేసేవారిపై ఎన్ఐఏ దృష్టి సారించింది. ఈ తరహా కంటెంట్ ను కట్టడి చేసే విషయంలో ఇతర ఏజెన్సీలతో కలిసి ఖలిస్థానీ, దేశ వ్యతిరేక పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి కంటెంట్ ను కట్టడిచేసేందుకు కొత్త చట్టంతో సీరియస్ యాక్షన్ మొదలుపెట్టబోతోందని అంటున్నారు.

ఇందులో భాగంగా... ఈ తరహా కంటెంట్ ను కట్టడి చేసే ప్రణాళికలో భాగంగా కొత్త చట్టం రూపొందించి.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లకు వాటి బాధ్యతల గురించి అధికారికంగా తెలియజేస్తారు. ఇదే సమయంలో... ఈ తరహా పోస్టులపై ఆయా సంస్థలు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సి ఉంటుంది.అదేవిధంగా... ఈ తరహా పోస్టులు పెట్టేవారు విదేశాలలో ఉన్నా సరే అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం.. విదేశీయులు చేసిన దేశ వ్యతిరేక పోస్టులను




రీపోస్టు చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలో... రెచ్చగొట్టే ధోరణితో ఉండే పోస్టులను బ్లాక్ చేసేలా ఇప్పటికే ఓ ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెబుతున్నారు.ఈ విషయంలో సదరు సోషల్ మీడియా అకౌంట్ హోల్డర్స్ పై తీసుకోవాల్సిన చర్యలను త్వరలో ఖరారు చేయనున్నారని తెలుస్తోంది. వీటిపై ఇప్పటికే కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ, న్యాయ మంత్రిత్వశాఖ, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

కాగా... పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశంలోని పాకిస్థాన్ గూఢచారులను గుర్తించేందుకు ఎన్ఐఏ చర్యలను ముమ్మరం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... సోషల్ మీడియాలోని అనుమానాస్పద కదలికల ఆధారంగా ఇప్పటివరకు అనేకమంది పాకిస్థాన్, ఖలిస్థానీ ఉగ్రవాదుల మద్దతుదారులను అదుపులోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో కొత్త చట్టతో ఈ తరహా పోస్టులకు చెక్ పెట్టాలని భావిస్తోంది!

# జగన్ కి కాపు కాస్తారా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో రాజకీయం మెల్లగా మారుతోంది. రాజకీయాల్లో భావోద్వేగాలు బాగా జోరుగా పనిచేస్తాయి. వాటి వల్ల ఫలితాలు మారిపోతాయి. అయితే అలా వచ్చిన ఫలితాలను విజయాలను జాగ్రత్తగా ఒడిసిపట్టుకుని సుస్థిరం చేసుకుంటే రాజకీయం స్పీడెక్కుతుంది. పార్టీకి పది కాలలకు సరిపడా పటిష్టత చేకూరుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.

ఇక ఏపీలో రాజకీయాన్ని టర్న్ చేసేది పూర్తిగా గోదావరి జిల్లాలే అన్నది తెలిసిందే. ఈ జిల్లాలు కనుక ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటే ఎంతటి మహామహులైనా కూడా చతికిల పడాల్సిందే ఎంతటి ఘనమైన విజయాలు సాధించిన పార్టీ అయినా నేల చూపులు చూడాల్సిందే.ఇది అనేకసార్లు రుజువు అయింది. ఇక చూస్తే 2024 లో కూడా వైసీపీ ఘోర పరాజయానికి టీడీపీ కూటమి అద్భుతమైన విజయానికి గోదావరి జిల్లాలు కీలక పాత్ర పోషించాయి. అక్కడ ఉన్న బలమైన సామాజిక వర్గం వన్ సైడెడ్ గా కూటమి వైపు మొగ్గు చూపించడంతో వైసీపీకి ఒక్కటంటే ఒక్క సీటు దక్కలేదు. వారాహి సభలలో పవన్ ఇచ్చిన నినాదం వైసీపీకి ఒక్క సీటూ దక్కరాదని, అది బ్రహ్మాండంగా పనిచేసింది.అయితే గిర్రున ఏడాది తిరిగాక ఇపుడు గోదావరి రాజకీయం ఎలా ఉంది అన్న చర్చకు వస్తే కనుక మెల్లగా కొంత మార్పు వస్తోంది అని అంటున్నారు. హాట్ ఫేవరేట్ గా ఉన్న జనసేన పార్టీకి కూటమి ప్రభుత్వంలో అతి ముఖ్య పాత్రతో పాటు ఏదో నాటికి పవన్ సీఎం అవుతారు అన్న ఆశతో మద్దతుగా నిలిచిన బలమైన సామాజిక వర్గం ఇపుడు ఏ రాయి అయితేనేంటి అన్న వేదాంత చింతనలో పడిందని అంటున్నారు.ఏపీలో ఎలా చేసినా ఏమి చేసినా వస్తే చంద్రబాబు లేకపోతే జగన్ మాత్రమే సీఎంలు అవుతున్నారు అన్నది విభజన తరువాత గత మూడు ఎన్నికలూ నిరూపించాయి. ఇక కొత్తగా జనసేన మంచి విజయాన్ని 2024 ఎన్నికల్లో సొంతం చేసుకున్నా పవన్ కి ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రమే దక్కింది. ఉప ముఖ్యమంత్రి పదవి బలమైన సామాజిక వర్గానికి కొత్త కాదు. ఎందరో ఆ పదవిని చేపట్టారు.దాంతో



కుంభస్థలాన్ని కొట్టాలీ అన్న తమ లక్ష్యం ఇంకా సుదీర్ఘంగానే ఉంది అన్నది కూడా అర్థం అవుతోంది అంటున్నారు. చంద్రబాబే మరో 15 ఏళ్ల పాటు సీఎం గా ఉండాలని పవన్ కళ్యాణ్ ఇస్తున్న స్టేట్మెంట్స్ పరి పరి విధాలుగా ఆలోచనలు ఆ సామాజిక వర్గంలో కలుగచేస్తున్నాయని అంటున్నారు. ఇక కూటమి పేరుతో అంతా ఒక చోట చేరాక రాజకీయం కూడా వన్ సైడ్ గా మారాక రెండో వైపు ఏ విధంగాను సర్దుకునేందుకు చాన్స్ లేకుండా పోయింది అని మధన పడుతున్న వారు ఉన్నారు.కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవులు చేపట్టాలనుకున్న వారికి మూడు పార్టీల వల్ల మిత్రుల వాటా వల్ల కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటివి కూడా చాలా మందిలో వేరే ఆలోచనలు కలుగచేస్తున్నాయని అంటున్నారు. సీఎం సీటు దక్కనపుడు పదవులు కుదించుకోవడం ఎందుకు అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో దారుణంగా ఓడించిన వైసీపీ వైపు కొంతమంది చూపు పడుతోంది అంటున్నారు.ఎన్నిక ఎన్నికకూ తేడాను చూపిస్తూ విలక్షణమైన తీర్పు ఇచ్చే గోదావరి జిల్లాలు ఈసారి కూడా తమ మార్క్ చూపిస్తాయని అంటున్నారు. వైసీపీలో కూడా కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని జగన్ ఆలోచనలు చేస్తున్నారు ఇక గోదావరి జిల్లాల బాధ్యతలను రీజనల్ కో ఆర్డినేటర్ గా అక్కడ ఉన్న సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు అప్పగించారు. దాంతో ముందుగా గోదావరి జిల్లాల నుంచే నరుక్కు రావాలని వైసీపీ చూస్తోంది అంటున్నారు.ఇక లోతుగా విశ్లేషించుకుంటే రాజకీయం ఎపుడూ ఒక్కలా ఉండదు, అది పారే నదిలా ప్రవహిస్తూనే ఉంటుంది అలా చూస్తే కనుక వైసీపీ మంచి రోజుల కోసం తపన పడుతోంది. తమకు బలమైన ఆసరా దొరకాలని కోరుకుంటోంది. కాపు కాసే వారి కోసం అన్వేషిస్తోంది. రాజకీయంగా వస్తున్న మార్పులు వైసీపీకి ఏ మాత్రం అనుకూలంగా మారిగా గోదావరి తీరంలో తిరిగి ఫ్యాన్ రెక్కలు తిరిగే అవకాశం ఉంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# గణపతిని చుట్టుముట్టిన బలగాలు..? దండకారుణ్యంలో టెన్షన్ టెన్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ దండకారుణ్యంలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ చుట్టూ పోలీసులు భారీగా మోహరించడంపై మావోయిస్టు సానుభూతిపరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మావోయిస్టుల కోటగా భావించే దండకారుణ్యంపై గత కొంతకాలంగా భద్రతా బలగాలదే పై చేయి అవుతోంది. గత ఏడాది అక్టోబరు నుంచి భారీ ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీసు బలగాలు మావోయిస్టులను ఏరివేస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యమకారులు భారీగా ప్రాణాలు కోల్పోతున్న విషయం తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనట్లు మావోయిస్టు సుప్రీం కమాండర్ నంబాల కేశవరావుతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంద్రావతి నేషనల్ పార్కును చుట్టుముట్టిన బలగాలు మావోయిస్టులపై మరింత పట్టు బిగించాయని అంటున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులను రూపుమాపుతామని ప్రతిజ్ఞ చేసిన కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా పైచేయి సాధిస్తోంది. ఇక తాజాగా ఇంద్రావతి నేషనల్ పార్కు చుట్టూ సుమారు 25 వేల మందిని మోహరించినట్లు చెబుతున్నారు. ఈ స్థాయిలో బలగాలు చుట్టుముట్టాయంటే మావోయిస్టు అగ్రనేతలు అక్కడ ఉన్నారనే పక్కా సమాచారం పోలీసులకు ఉన్నట్లేనని అంటున్నారు. ప్రధానంగా మావోయిస్టు అగ్రనేత గణపతి, గెరిల్లా యుద్ధతంత్రంలో ఆరితేరిన కమాండర్ మాడ్వీ హిడ్మా అక్కడ ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. ఒకవైపు పోలీసులు, మరోవైపు మావోయిస్టు సానుభూతిపరులు, పౌరహక్కుల నేతల మాటలు చూస్తే ఇంద్రావతి నేషనల్ పార్కు వద్ద ఏదో పెను ఘటన జరిగే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సహజంగా మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ లభించినప్పుడు, వారికి ముప్పు ఉందని భావించినప్పుడు పోలీసులు, పౌరహక్కుల నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని అంటున్నారు. ఇంద్రావతి నేషనల్ పార్కును చుట్టముట్టిన బలగాలు వెంటనే వెనక్కి రావాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం నేత గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు డిమాండ్ చేశారు. మావోయిస్టు అగ్రనేతలను బలగాలు చుట్టుముట్టాయని వారు ఆందోళన వెలిబుచ్చారు. ఇక ప్రొఫెసర్ హరగోపాల్ కూడా మావోయిస్టు అగ్రనేతలు గణపతి, హిడ్మాను పోలీసులు చుట్టుముట్టారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని లేదంటే చావుకు సిద్ధంగా ఉండాలని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ వ్యాఖ్యలను పౌర హక్కుల నేతలు తప్పుబడుతున్నారు. ఇవన్నీ గమనిస్తే దండకారుణ్యంలో ఏమైనా జరగొచ్చనే టెన్షన్ వాతావరణం నెలకొంది. కొద్ది రోజుల క్రితం ఇవే బలగాలు తెలంగాణ - ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టులను ఏరివేశాయి. ఇప్పుడు వాటి ఫోకస్ దండకారుణ్యంపై పడటంతో మావోయిస్టులు అగ్రనేతల అలికిడిపై సమాచారం ఉండొచ్చని అంటున్నారు.

# 4 గంటల్లోనే ప్రతిఘటన.. పక్కా ప్లానింగ్.. సాక్ష్యాలే లేకుండా జాగ్రత్తలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** నెల్లూరులో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద సంచలనంగా మారింది. కోవూరు సిటింగ్ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆయన మాట్లాడటంతోనే దాడి జరిగిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ నేతలు కూడా దాడికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే దాడి చేసింది ఎవరు? దాడి ఎలా జరిగింది? దాడిలో ఎవరెవరు ఉన్నది తెలిపే ఒక్క సాక్ష్యం కూడా ఇంతవరకు లభించకపోవడమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో దాడి జరిగిన ఒక రోజు తర్వాత కూడా దాడి సమయంలో కానీ, దాడికి ముందు ప్రసన్న ఇంటిపై దండెత్తిన మూకకు సంబంధించిన వీడియో ఒక్కటి కూడా లేకపోవడం చూస్తే పక్కా పథకం ప్రకారమే జరిగిందని అంటున్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల మంత్రి నారా లోకేశ్ నెల్లూరులో పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన నెల్లూరు నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అయితే లోకేశ్ పర్యటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంతో వైసీపీకి చెందిన సీనియర్ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కోవూరులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియోలు క్షణాల్లోనే వైరల్ అయ్యాయి. సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య కోవూరులో వైసీపీ కార్యకర్తల సమావేశం జరగ్గా, సరిగ్గా అదే సమయంలో మంత్రి నారా లోకేశ్ పర్యటన ముగిసిందని చెబుతున్నారు.

మంత్రి లోకేశ్ నెల్లూరు నుంచి వెళ్లిన మరుక్షణమే ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు టీడీపీ నేతల దృష్టికి వెళ్లినట్లు చెబుతున్నారు. దారుణమైన వ్యాఖ్యలు చేయడంతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తీవ్ర మనస్థాపానికి లోనైనట్లు చెబుతున్నారు. దీంతో ఆ సమయంలో అక్కడే ఉన్న నెల్లూరు నగరానికి చెందిన కీలక నేతలు ఇద్దరు తమ అనుచరులను రమ్మని కబురు చేసినట్లు చెబుతున్నారు. స్థానిక నేతల ఆదేశాలతో వందల మంది కార్యకర్తలు, మహిళలు ఓ చోట చేరి దాడికి రూపకల్పన చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే అంతా ఒకేసారి వెళితే సమాచారం లీకవుతుందనే ఉద్దేశంతో చిన్న చిన్న బృందాలుగా విడిపోయిన టీడీపీ కార్యకర్తలు రాత్రి 9 గంటల సమయంలో సుజాతమ్మ కాలనీలో ఉన్న ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి చేరుకున్నట్లు చెబుతున్నారు.కోవూరు సమావేశం ముగించుకుని ప్రసన్న అప్పటికీ కూడా ఇంటికి రాకపోవడంతో అంతా మూకుమ్మడిగా దాడికి తెగబడినట్లు చెబుతున్నారు. అయితే దాడి దృశ్యాలు ఎవరికీ లభించకూడదనే ఉద్దేశంతో ముందుగా సీసీ కెమెరాలు, వాటి హార్డ్ డిస్క్ లను మాయం చేశారంటున్నారు. అనంతరం ఇంట్లో సామగ్రిని మొత్తం ధ్వంసం చేసినట్లు చెబుతున్నారు. ఈ మూక దాడితో ప్రసన్న ఇంట్లో గోడలు తప్ప మరే వస్తువులు మిగల్లేదని అంటున్నారు. ఇక దాడి సమయానికి ప్రసన్న కోవూరులోనే ఉండగా, ఇంట్లో వృద్ధురాలైన ఆయన తల్లి, ఓ పనిమనిషి మాత్రమే ఉన్నారంటున్నారు. దాడి సమయంలో కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ఎవరు వచ్చిందీ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ప్రశాంతిరెడ్డిపై విమర్శలు చేసినందున ఆమె అనుచరులే దాడికి పాల్పడి ఉంటారనే అనుమానాలు తప్ప, ఎవరు దాడి చేశారనేది నిరూపించేలా ఇంతవరకు ఒక్క వీడియో సాక్ష్యం బయటకు రాకపోవడం గమనార్హం.

ఇక గతంలో ఇవే తరహా దాడులు రాష్ట్రంలో అక్కడక్కడా జరిగినట్లు చెబుతున్నారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిపై అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొచ్చుకు వెళ్లడం, విజయవాడలో టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి ఇంటిపై వైసీపీ సానుభూతిపరులు దాడి చేసి గృహోపకరణాలు ధ్వంసం చేయడాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే నాటి దాడి సమయం వీడియోలు అన్నీ క్షణాల్లో బయటకు వచ్చాయి. కానీ, ఇప్పుడు ప్రసన్న ఇంటిపై దాడి జరిగింది వాస్తవమైనా, ఎవరు దాడి చేశారో నిర్ధారించే ఒక్క వీడియో కూడా లభించకుండా జాగ్రత్త పడటం చూస్తే అంతా పక్కా పథకం ప్రకారమే వ్యవహరించారని అర్థమవుతోందని అంటున్నారు.

# 140 రోజుల్లో 6 ఖండాలు చుట్టిన యంగ్ పైలెట్ అరెస్ట్.. కారణం ఇదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** చాలామందికి ప్రపంచ యాత్ర చేయాలని.. దేశాలన్నీ చుట్టేయాలని.. ఖండాలన్నీ కలతిరిగేయాలని కోరిక ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా ఓ యంగ్ పైలెట్ కూడా ఒంటరిగా 7 ఖండాలు చుట్టి రావాలని భావించాడు. ఈ క్రమంలో ఇప్పటికే 140 రోజులుగా ఆరు ఖండాలు చుట్టేశాడు. అయితే... తాజాగా చిలీ అధికారులు అతడిని అరెస్ట్ చేశారు.అవును... అమెరికాకు చెందిన 19 ఏళ్ల పైలట్ అనుమతి లేకుండా.. ఏడు ఖండాలు చుట్టేయడానికి ప్రయత్నించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ పర్యటన వెనుక గొప్ప ఉద్దేశ్యమే ఉన్నప్పటికీ... పలు జాతీయ, అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించినట్లు అధికారులు గుర్తించారు. ఎలాంటి అనుమతి లేకుండా అంటార్కిటికా లో దిగే ప్రయత్నం చేసినప్పుడు అదుపులోకి తీసుకున్నారు.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం... అమెరికాకు చెందిన ఈథన్ గువ్ అనే పైలట్ ఏడు ఖండాలను చుట్టివేయాలనే ఆలోచనతో సెస్నా-182 విమానంతో బయలుదేరాడు. అయితే... ఈ పర్యటనకు సంబంధించి అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తన విమాన ప్రణాళికలను మార్చివేశాడు. ఈ క్రమంలో140 రోజులుగా ప్రయానిస్తూ ఇప్పటికే ఆరు ఖండాల మీదుగా ప్రయానించాడు.ఈ క్రమంలో... పలు జాతీయ, అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించాడు. అయితే.. తాజాగా అంటార్కిటికాలోని ఓ ప్రాంతంలో ల్యాండ్ అయ్యాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన చిలీ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏరోనాటిక్స్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... అతడి వల్ల అంటార్కిటికా, మగల్లన్స్ ప్రాంతాలలో వాయురవాణా భద్రతకు అంతరాయం కలిగినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మగల్లనెస్, చిలీ అంటార్కిటికా ప్రాంతీయ ప్రాసిక్యూటర్ క్రిస్టియన్ క్రిసోస్టో రిఫో స్పందిస్తూ... నిందితుడు ఏరోనాటికల్ అథారిటీకి తప్పుడు సమాచారం అందించాడని ఆరోపించారు. పుంటా అరీనాస్ నగరం మీదుగా తాను ప్రయాణించబోతున్నట్లు సూచించే విమాన ప్రణాళికను సమర్పించి.. అతను ఎవరికీ సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి అనుమతి లేకుండా అంటార్కిటికా వైపు కొనసాగాడని తెలిపారు.ఈ సందర్భంగా స్పందించిన పైలెట్ తరుపు న్యాయవాది... సదరు పైలట్ ఒంటరిగా ఏడు ఖండాలకు ప్రయాణించి 1 మిలియన్ డాలర్ల విరాళాలను సేకరించి వాటిని క్యాన్సర్ బాధితులకు ఇవ్వాలనే ఆతోచనతో ఈ ప్రయాణం మొదలుపెట్టారని పేర్కొన్నారు.

# ఉచిత బస్సు పథకంపై చంద్రబాబు ప్రకటన.. వైసీపీ అనుమానాలపై క్లారిటీ



**హైదరాబాద్ పెన్ పవర్:** సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేశారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేయనున్నట్లు గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. ఈ దిశగా ఇప్పటికే ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఉచిత బస్సు పథకంపై నియమ, నిబంధనలు ఏంటి? అన్న ప్రశ్నకు ఇంతవరకు ఎవరూ సమాధానం చెప్పలేదు. ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారా? లేక జిల్లా పరిధి వరకే అనుమతిస్తారా? అన్న సందేహాలు అందరినీ వెంటాడుతున్నాయి. దీనిపై ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు కొంత క్లారిటీ ఇచ్చారు.

శ్రీశైలం జలాశయం నుంచి జలాలను విడుదల చేసేందుకు నంద్యాల జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఉచిత బస్సు పథకంపై క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా బస్సులు ఉచితంగా ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో జిల్లాసర్వీసుల్లో మాత్రమే ఉచిత బస్సు అందుబాటులో ఉంటుందని క్లారిటీ వచ్చినట్లైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించే సదుపాయం లేనట్లేనని ముఖ్యమంత్రి మాటలు బట్టి అర్థమవుతుందని అంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఉచిత బస్సు పథకంపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు చేయాలంటే అదనపు బస్సులు, సిబ్బందిని నియమించాల్సివుందని అంటున్నారు. అయితే ప్రభుత్వం ఈ దిశగా కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతానికి అదనపు సిబ్బందిని నియమించే పరిస్థితి లేకున్నా, కొత్తగా కొన్ని సర్వీసులు ప్రవేశపెట్టనున్నారని అంటున్నారు.ఇక మరో నెల రోజుల్లో ఉచిత బస్సు అందుబాటులోకి రానుండటంతో వైసీపీ విమర్శలకు చెక్ పెట్టినట్లేనని అంటున్నారు. అయితే జిల్లా పరిధి వరకే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేయడం వల్ల ప్రభుత్వంపై కూడా విమర్శలు వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. కొన్ని జిల్లాల్లో జిల్లా కేంద్రానికి వెళ్లాంటే పక్క జిల్లాల మీదుగా ప్రయాణించాల్సివుంటుంది. అలాంటి వారికి ఈ నిబంధన వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందంటున్నారు. ఏదిఏమైనా మరో నెల రోజుల తర్వాత ఉచిత బస్సు పథకం ప్రారంభమయ్యాకే పూర్తి క్లారిటీ వస్తుందని అంటున్నారు.

# ఐఎస్ఎస్ మెరవడం.. శుభాంశుకు ఢిల్లీ వాసులు 'హాయ్' చెప్పడం..

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత అంతరిక్ష రంగంలో తాజాగా మరో గర్వకారణమైన ఘట్టం ఆవిష్కృతమైంది. మన దేశపు వ్యోమగామి శుభాంశు శుక్లా ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో ప్రవేశించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కీలక పరిశోధనల్లో పాల్గొంటున్న శుభాంశుకు తాజాగా భారత రాజధాని న్యూఢిల్లీ ప్రజలు భూమిపై నుంచే 'హాయ్' చెప్పారు.

**గగనతలంపై మెరిసిన ఐఎస్ఎస్.. అరుదైన దృశ్యం**

జూలై 7 అర్ధరాత్రి తర్వాత నిశీధిలో మిలమిలా మెరిసే ఓ వస్తువు ఢిల్లీ గగనతలాన్ని చీల్చుకుంటూ ప్రయాణించింది. అదే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. వందల కిలోమీటర్ల ఎత్తులో తిరిగే ఈ కృత్రిమ ఉపగ్రహాన్ని ఆ రాత్రి స్పష్టంగా చూసిన పలువురు ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ వాటిని మన శుభాంశుకు అంకితంగా 'హాయ్ శుభాంశు!' అంటూ పంచుకున్నారు. ఈ అరుదైన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**శాస్త్రవేత్తల ప్రకారం...**

భవిష్యత్‌లో కూడా ఐఎస్ఎస్ భారత గగనతలంపై అనేకసార్లు ప్రయాణించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అది రాత్రివేళ సూర్యకాంతిని ప్రతిబింబించినప్పుడు, భూమిపై ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇది ఆకాశంలో చంద్రుడు, శుక్రుడు, అంగారకుడి వంటి గ్రహాల్లా మెరిసిపోతుంది. అయితే అది చాలా వేగంగా కదిలే కారణంగా కొన్ని నిమిషాలకే మన కంటికి కనిపించడం మాయమవుతుంది.

**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) విశేషాలు**

ISS అనేది మానవ నిర్మిత, నివాసయోగ్య అంతరిక్ష కేంద్రం. ఇది భూమికి సగటున 400 కిలోమీటర్ల ఎత్తులో తిరుగుతుంది. భూమి చుట్టూ ఒక్కసారి తిరగడానికి 93 నిమిషాలు పడుతుంది. అంటే రోజుకు సుమారు 15.5 సార్లు భూమిని చుట్టేస్తుంది. అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా, కెనడా దేశాలు కలిసి దీనిని నిర్వహిస్తున్నాయి. అనేక దేశాల శాస్త్రవేత్తలు ఇందులో మానవ శరీరంపై గరిష్ఠ ఆకాశ వాతావరణ ప్రభావాలు, జీవశాస్త్రం, పదార్థశాస్త్రం, భౌతికశాస్త్రం మొదలైన అంశాలపై పరిశోధనలు సాగిస్తుంటారు.

**శుభాంశు ప్రయాణం.. భారతీయ అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం**

జూన్ 25న, శుభాంశు శుక్లా ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. భారతీయ వ్యోమగామిగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన అరుదైన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఆయన ప్రయాణం భారత అంతరిక్ష ప్రయాణాలలో కొత్త దిశగా, యువతలో స్పేస్ సైన్స్‌పై ఆసక్తిని కలిగించేలా మారింది. ఈ సందర్భంగా దిల్లీ వాసుల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇటువంటి ఘట్టాలు భవిష్యత్‌లో మరిన్ని భారతీయ వ్యోమగాములకు ప్రేరణనిచ్చేలా ఉంటాయి. శుభాంశు శుక్లా ప్రయాణం.. మన గర్వకారణంగా చెప్పొచ్చు

# శ్రీరాముడిని హైజాక్ చేసేస్తున్న నేపాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయుల ఆధ్యాత్మిక భావోద్వేగాలకు సంబంధించి మరొకసారి వివాదాస్పద ప్రకటనలు చేస్తూ నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి విమర్శలపాలయ్యారు. శ్రీరాముడు భారతదేశంలోని అయోధ్యలో కాకుండా నేపాల్‌లోనే జన్మించారని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో తీవ్ర చర్చలకు దారి తీశాయి. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేసి దుమారం రేపిన ఓలి, ఈసారి కూడా అదే బాటలో నడిచారు.

**"రాముడు మావాడు" ఓలి స్పష్టత**

ఓలి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రాసిన అసలైన రామాయణ ఆధారంగా తాను ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని స్పష్టంగా చెప్పారు. నేపాల్‌లోని ప్రజలు ఈ విషయాన్ని ప్రపంచానికి ధైర్యంగా తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాముడు నేపాల్ భూభాగంలో జన్మించినవాడని, ఆయన జన్మస్థలం ఇప్పటికీ అక్కడే ఉందని తెలిపారు. ఆయన వ్యాఖ్యలు నేపాల్‌లోని కొన్ని వర్గాల ప్రజల్లో జాతీయవాద భావాలను రెచ్చగొట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

**పాత వాదనలే... మళ్లీ చెలరేగిన చర్చ**

ఇది తొలి సారి కాదు. 2020లోనూ ఓలి ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. అయోధ్య భారతదేశంలో కాకుండా నేపాల్‌లోని చిత్వాన్ జిల్లాలోని థోరిలో ఉందని అప్పట్లో పేర్కొన్నారు. అక్కడే రాముడు జన్మించాడని, దశరథుడు పుత్రకామేష్ఠి యాగం కూడా అక్కడే చేశారని అన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద దుమారమే రేపాయి. ఆ సమయంలో భారత్-నేపాల్ సంబంధాలు సరిహద్దు వివాదాల కారణంగా ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఈ వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి.

**నేపాల్ విదేశాంగ శాఖ వివరణ**

ఓలి చేసిన ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో నేపాల్ విదేశాంగ శాఖ స్పందించింది. ఓలి చేసిన వ్యాఖ్యలు ఎవరైనా మనోభావాలు దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేసినవి కావని తెలిపింది. రాముడు జన్మించిన ప్రదేశం పట్ల విభిన్న అభిప్రాయాలు ఉండే అవకాశం ఉందని, దీనిపై విశ్లేషణాత్మక సాంస్కృతిక, భౌగోళిక పరిశోధన అవసరమని పేర్కొంది. అయితే, ఈ వివరణ కూడా వివాదాన్ని పూర్తిగా చల్లార్చలేకపోయింది.

# మారుతీ డిస్కౌంట్ ఆఫర్.. బాలెనో కార్లపై రూ.లక్ష 10వేలు తగ్గింపు.. వివరాలివే




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రస్తుతం ఆటో కంపెనీలు తమ అమ్మకాలను పెంచుకునే పనిలో ఉన్నాయి. చైనా నుంచి కొన్ని ముఖ్యమైన మెటీరియల్స్ షార్టేజీతో ఇబ్బంది పడుతున్న భారత ఆటో రంగం దానిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఈక్రమంలోనే పండుగలకు మునుపే కార్ కంపెనీలు ఆకర్షనీయమైన తగ్గింపులను ప్రకటిస్తున్నాయి. తాజాగా మారుతీ సుజుకీ ఇండియా జూలైలో తన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోపై రూ.లక్ష10 లక్షల వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.45,000 నగదు తగ్గింపు ఉంది. కంపెనీ బాలెనో పెట్రోల్, సీఎన్‌జీ వేరియంట్‌లపై ఈ తగ్గింపును అందుబాటులో ఉంచింది. ప్రస్తుతం కారు ఎక్స్ షోరూమ్ ధర రూ.6లక్షల 70 వేలుగా ఉంది. పైగా ఈ మోడల్ దేశంలో అమ్ముడైన కార్లలో టాప్ టెన్ స్థానంలో కొనసాగుతోంది.ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ 360 డిగ్రీస్ కెమెరా.. 9 -అంగుళాల స్మార్ట్‌ప్లే ప్రో ప్లస్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఈ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేలను సపోర్ట్ చేస్తోంది. బాలెనోలో 1.2-లీటర్, నాలుగు సిలిండర్ల K12N పెట్రోల్ ఇంజన్ ఉంది. భద్రత విషయానికి వస్తే.. మారుతి బాలెనో 6 ఎయిర్ బ్యాగ్స్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్-స్టార్ట్ అసిస్ట్, 360- డిగ్రీ కెమెరా, %జుదీణ%తో ABS, ISOFIX చైల్డ్ సీట్ యాంకరేజ్, రివర్సింగ్ కెమెరా, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. అయితే ఆఫర్ పూర్తి వివరాల కోసం మీ నగరంలోని మారుతీ డీలర్లను వెంటనే సంప్రదించి తెలుసుకోండి.

# రష్మికపై నిప్పులు చెరిగిన కొడవ నటీనటులు.. అసలేం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** నేషనల్ క్రష్ , యువ నటి ' రష్మిక మందన్న' అంటే అభిమానుల్లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. భాషలతో సంబంధం లేకుండా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. వరుస సినిమాల ఆఫర్స్ తో ఫుల్ బిజీగా ఉంది. కనీసం తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కూడా గడిపేందకు కూడా టైం దొరకడం లేదని తన సినీ లైఫ్ గురించి ఇటీవల చెప్పుకొచ్చింది. అయితే తాజాగా ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టాయి. కూర్గ్స్ అని పిలవబడే తన కొడవ సామాజికవర్గం నుంచే విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వినోదభరితమై సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొడవ నటిని నేనే అని పేర్కొంది. దీంతో ఆమె వ్యాఖ్యలు కూర్గ్స్ సామాజిక వర్గంలో తీవ్ర చర్చకు దారితీసింది. ఆ కమ్యూనిటీకి చెందిన పలువురు కళాకారులు , నటీనటులు రష్మికపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వాదనను తీవ్రంగా ఖండించారు. ఒక్కసారి గతం కూడా తెలుగుకోవాలని హితవు పలికారు. రష్మిక పేరు వినిపించకముందే చాలా మంది నటీనటులు వెండితెరపై అలరించారని గుర్తు చేశారు. రష్మిఖ వ్యాఖ్యలపై సీనియర్ నటి నెరవండ ప్రేమ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సినీ ఇండస్ట్రీలో తమదైన ముద్ర వేసిన కళాకారుల గురించి కొడవ సమాజానికి నిజం తెలుసని పేర్కొన్నారు. 90 దశకం నుంచే అనేక మంది కళాకారులు కొడవ సామాజిక వర్గం నుంచి వచ్చారని గుర్తు చేశారు. రష్మిక పేరు వినపించముందే తాము చిత్ర పరిశ్రమలో ఉన్నామని చెప్పుకొచ్చారు. శశికళ నాకంటే ముందు నుంచి సహాయ పాత్రలో నటించారని పేర్కొన్నారు. కన్నడ , తెలుగు, తమిళం , మళయాళం చిత్రాల్లో తన వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు. ఎన్నో ఫిల్మ్ ఫేర్ అవార్డులను సహితం గెలుచుకున్నారు. మరో వైపు రష్మిక వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని మరి కొందరు కొట్టిపారేశారు. నటుడు నిధి సుబ్బయ్య ఆమె చెప్పినంత మాత్రాన అది నిజం కాదు.. ఆ మాటలను పట్టించుకోవద్దని చూసించారు. రష్మిక ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేసిందో తెలియదు.. ఆమెనే వివరణ ఇస్తే బాగుంటుందని పేర్కొన్నారు. మరి రష్మిక వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో, ఈ వివాదంపై ఆమె ఎలా స్పందిస్తుందో అనేది కొడవ సమాజంతో పాటు సినీ వర్గాలన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఆమె వివరణ ఈ వివాదానికి ముగింపు పలుకుతుందేమో వేచి చూడాలి..

# రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కిన మాదాపూర్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుధా




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.వివరాల ప్రకారం.. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్?గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు 2025, జూలై 8న హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్?లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్స్ చేసి టాక్స్ ఆఫీసర్? సుధాను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్?లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాఃపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు ఏసీబీ అధికారులు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# :సైలెంట్ హార్ట్ అటాక్..ఏ లక్షణాలు ఉండవు.. చాలా డేంజర్..డాక్టర్లు ఏం చెబుతున్నారంటే



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా గుండెపోటు వస్తే ఛాతినొప్పి, చెమటలు పట్టడం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది మనందరికి తెలుసు.. అయితే ఎటువంటి లక్షణాలు లేని హార్ట్ అటాక్ కూడా ఉందని బాంబ్ పేల్చారు డాక్టర్లు. హార్ట్ అటాక్ లు ఐదు రకాలుగా ఉంటాయని..వాటిలో ఒక రకం హార్ట్ అటాక్ ఎటువంటి సింప్టమ్స్ లేకుండానే వస్తుందని..ఇది చాలా డేంజర్ అని హెచ్చరిస్తున్నారు. మరి ఇటువంటి హార్ట్ అటాక్ ను ముందుకు ఎలా గుర్తించాలి..ఏవిధమైన టెస్టుల ద్వారా ఈ రకం గుండెపోటును గుర్తించవచ్చు. వంటి అంశాల గురించి ఓ ప్రముఖ డాక్టర్ ఇటీవల తన పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సంచలన విషయాలు బయటపెట్టారు.. ఫుల్ డిటెయిల్స్?లోకి వెళితే..

ప్రముఖ డాక్టర్ శ్రీరామ్ నూనె ది రణవీర్ షో పాడ్ కాస్ట్ లో ఓ భయంకరమైన నిజాన్ని బయటపెట్టారు. గుండెపోటులు ఐదు రకాలుంటాయని.. వాటిలో ఒకటి ఎటువంటి సంకేతాలు లేకుండానే అటాక్ అవుతుందని చెప్పారు. దీనిని సైలెంట్ హార్ట్ అటాక్ అని పిలుస్తారని చెబుతున్నారు. సైలెంట్ హార్ట్ అటాక్ అంటే గుండెపోటు వచ్చినప్పటికీ, సాధారణ గుండెపోటులో కనిపించే తీవ్రమైన ఛాతీ నొప్పి వంటి స్పష్టమైన లక్షణాలు ఏవీ కనిపించవు. దీనిని "సైలెంట్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్" అని కూడా పిలుస్తారు. దీని లక్షణాలు చాలా తేలికపాటిగా లేదా వేరే సమస్యగా పొరబడే విధంగా ఉంటాయని అంటున్నారు. లేదా అస్సలు కనిపించకపోవచ్చు. అందువల్ల దీనికి గుర్తించడం కష్టం అంటున్నారు.

### సైలెంట్ హార్ట్ అటాక్ ఎందుకు వస్తుంది?

సైలెంట్ హార్ట్ అటాక్ సాధారణ గుండెపోటుకు కారణమయ్యే అవే కారణాల వల్ల వస్తుంది. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు (కరోనరీ ధమనులు) అడ్డుపడటం వల్ల గుండె కండరాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఇది జరుగుతుంది. ఈ అడ్డంకి సాధారణంగా ధమనులలో కొవ్వు ,కొలెస్ట్రాల్ నిక్షేపాలు (ప్లాక్) పేరుకుపోవడం వల్ల ఏర్పడుతుంది. ఈ ప్లాక్ విరిగిపోయి రక్తం గడ్డకట్టడానికి దారితీసినప్పుడు, అది రక్త ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకుంటుంది. ఫలితంగా గుండెపోటు వస్తుందంటున్నారు డాక్టర్లు. కొన్ని కొన్నిసార్లు గుండెకు రక్తాన్ని తీసుకువెళ్ళే కరోనరీ ఆర్టరీ స్పామ్ అంటే అకస్మాత్తుగా సంకోచించడం కూడా రక్త ప్రవాహాన్ని అడ్డుకుని గుండెపోటుకు కారణం కావచ్చుంటున్నారు.

### సైలెంట్ హార్ట్ అటాక్ లక్షణాలు..

సైలెంట్ హార్ట్ అటాక్ లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి.ఇతర సాధారణ సమస్యలుగా భావించేలా ఉంటాయంటున్నారు డాక్టర్లు. ఛాతీలో తేలికపాటి అసౌకర్యం లేదా నొప్పిలా అనిపిస్తుంది. ఇది సాధారణ గుండెపోటులో లాగా తీవ్రమైన నొప్పి కాకుండా ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా మంటగా అనిపించవచ్చు. ఇది వచ్చి వెళ్లిపోవచ్చు. ఇటువంటి లక్షణాలు అజీర్తి, గ్యాస్ లేదా కండరాల నొప్పితో ఉన్నప్పుడు కూడా కనిపిస్తాయి. అందుకే గుండెపోటు కాదు అని భ్రమించేలా ఈ లక్షణాలుంటాయంటున్నారు డాక్టర్ నూనె.

చిన్నపాటి పని చేసినా లేదా ఎలాంటి కారణం లేకుండానే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు.

విపలరీతమైన అలసట లేదా బలహీనత..ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీనిని ఒత్తిడి లేదా నిద్రలేమి లక్షణాలుగా కూడా మనం పొరపాటుగా భావించే అవకాశం ఉంటుందన్నారు. గుండెల్లో మంట, అజీర్ణం, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు సైలెంట్ హార్ట్ అటాక్ సింప్టమ్స్ గా ఉంటాయంటున్నారు. ఇవి కడుపుకు సంబంధించిన సమస్యలుగా కూడా భావిస్తారు.

శరీరంలోని ఇతర ప్రాంతాల్లో నొప్పి.. నొప్పి ఛాతీకి మాత్రమే పరిమితం కాకుండా దవడ, మెడ, వీపులో ముఖ్యంగా భుజాల మధ్య ఎడమ చేయి లేదా కడుపు వరకు నొప్పిగా అనిపించొచ్చుంటున్నారు. తలతిరగడం లేదా మైకం..రక్త ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల మైకం లేదా కళ్లు తిరిగినట్లు అనిపించవచ్చుంటున్నారు డాక్టర్ నూనె.

చల్లని చెమటలు: శారీరక శ్రమ లేకుండానే లేదా ఆందోళన లేకుండానే చల్లని చెమటలు పట్టడం.

### సైలెంట్ హార్ట్ అటాక్ నిర్ధారణ ,చికిత్స

సైలెంట్ హార్ట్ అటాక్ తరచుగా రెగ్యులర్ హెల్త్ చెకప్‌లలో ముఖ్యంగా ECG (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) లేదా ఎకోకార్డియోగ్రామ్ వంటి పరీక్షలలో అనుకోకుండా బయటపడుతుంది. ఎందుకంటే హార్ట్ అటాక్ గుండె కండరాలకు నష్టం కలిగిస్తుంది. అది ఈ పరీక్షలలో స్పష్టంగా కనిపిస్తుంది. సైలెంట్ హార్ట్ అటాక్ నిర్ధారణ అయిన తర్వాత చికిత్స సాధారణ గుండెపోటుకు అందించే చికిత్స లాగానే ఉంటుందంటున్నారు డాక్టర్లు. ఇందులో మందులు, జీవనశైలి మార్పులు, అవసరమైతే యాంజియోప్లాస్టీ లేదా బైపాస్ సర్జరీ వంటి విధానాలతో చికిత్స చేస్తామని చెబుతున్నారు డాక్టర్లు.

తీసుకోవలసిన జాగ్రత్తలు..

సైలెంట్ హార్ట్ అటాక్‌ను నివారించడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పలు జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం అంటున్నారు డాక్టర్లు.

ఆరోగ్యకరమైన ఆహారం: కొవ్వు పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం: ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు.

**బరువు అదుపు: ఆరోగ్యకరమైన బరువును మెయింటెన్ చేయాలంటున్నారు డాక్టర్లు.**

రక్తపోటు ,మధుమేహ కంట్రోల్.. మీకు హైబీపీ లేదా డయాబెటిస్ ఉంటే క్రమం తప్పకుండా మందులు వాడాలి ,వైద్యుల సలహాలు పాటించాలంటున్నారు.

మందు అలవాటు, పొగతాగడం వంటి అలవాట్లుఉంటే వెంటనే మానేయాలంటున్నారు

ఒత్తిడిని తగ్గించుకోవాలంటున్నారు డాక్టర్లు. ఒత్తిడిని నియంత్రించడానికి

యోగా, ధ్యానం వంటివి చేయవచ్చు.

క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు: ముఖ్యంగా 30 ఏళ్లు పైబడిన వారు, గుండె సమస్యల ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, %జుజ+% వంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలంటున్నారు.

పైన పేర్కొన్న లక్షణాలలో ఏవి కనిపించినా లేదా గుండె ఆరోగ్యం గురించి ఆందోళనగా ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్రమైన పరిణామాలు సంభవించవచ్చుంటున్నారు డాక్టర్లు.

# ఈ 17 రకాల ట్యాబ్లెట్లు బయట పడేస్తున్నారా..? వద్దు వెరీ డేంజర్.. ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మంది ఇండ్లలో ఉపయోగించని రకరకాల ట్యాబ్లట్లు ఉంటాయి. ఎప్పుడో తెచ్చి వాటిని ఉపయోగించకపోవడం వల్ల అవి ఎక్స్?పైరీ అయిపోతాయి. ఆ తర్వాత వాటిని బయటపడేస్తుంటాం. కానీ ఇలా గడువు ముగిసిన మందులను బయట పడేయటం ప్రమాదమని హెచ్చరిస్తోంది సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ . ఎక్స్?పైరీ అయిన మందులను బయట పడేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని చెప్తోంది. ఎందుకంటే బయటపడేసే ఎక్స్?పైరీ మందులు ప్రజలు, జంతువులు, పక్షులు, పర్యావరణానికి హాని కలిగిస్తాయంట. ఇందులో ముఖ్యంగా 17 రకాల ట్యాబ్లట్లు అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది %జణూజూ%. గడువు ముగిసిన తర్వాత ఈ 17 రకాల ఔషదాలను బయటపడేస్తే చాలా ప్రమాదమంట. ఎక్స్?పైరీ అయిన మందులను బయటపడేయడం కాకుండా టాయిలెట్‌లో ఫ్లష్ చేయడం మంచిదని సూచించిందిసెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్.



- ఫెంటానిల్
- ఫెంటానిల్ సిట్రేట్
- డయాజెపామ్
- బుప్రెనార్ఫిన్
- బుప్రెనార్ఫిన్ హైడ్రోక్లోరైడ్
- మార్ఫిన్ సల్ఫేట్
- మెథడోన్ హైడ్రోక్లోరైడ్
- హైడ్రోమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్
- హైడ్రోకోడోన్ బిటార్ట్రేట్
- టాపెంటాడోల్
- ఆక్సికోడోన్ హైడ్రోక్లోరైడ్
- ఆక్సికోడోన్
- ఆక్సిమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్
- సోడియం ఆక్సిబేట్
- ట్రామాడోల్
- మిథైల్ఫెనిడేట్
- మెపెరిడిన్ హైడ్రోక్లోరైడ్

పై జాబితాలోని మందులను గడువు ముగిసిన తర్వాత లేదా అవి అవసరం లేనప్పుడు బయటపడేయడం కంటే ఫ్లష్ చేయడం సురక్షితం. ఎందుకంటే ఈ ట్యాబ్లట్లు దుర్వినియోగం జరిగితే చాలా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అంతేకాకుండా ఈ మందులను అనారోగ్యానికి గురైన వ్యక్తి కాకుండా వేరే ఎవరైనా తీసుకుంటే చాలా ప్రమాదమని, కొన్నిసార్లు ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది .

ఇంట్లోని ఎక్స్ పైరీ మందులు ఉండటం వల్ల పెంపుడు జంతువులకు కూడా ప్రమాదమేనని.. అందుకే గడువు తీరిన ట్యాబ్లట్లను వెంటనే ఫ్లష్ చేయాలని సూచించింది సీడీఎస్?సీవో. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి "డ్రగ్ టేక్ బ్యాక్" కార్యక్రమాల ద్వారా ఇతర ఔషధాలను శాస్త్రీయంగా పారవేయడంపై %జణూజూ% అవగాహన కల్పిస్తోంది. ఎక్స్?పైరీ మందులు బయటపడేయడం వల్ల భూగర్భ జలాల్లోకి చేరి అనేక వ్యాధులు సంక్రమించడానికి కారణమవుతోందట. అందుకే గడువు తీరిన మందులను బయట పడేయకుండా ఇంట్లోనే టాయిలెట్లో ఫ్లష్ చేయాలని సూచించింది సీడీఎస్?సీవో

# దేశంలోని స్కూల్స్ పిల్లలను పేదలుగా మారుస్తున్నాయా..: సోషల్ మీడియాలో చర్చ ఎందుకు..?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత విద్యా వ్యవస్థ బ్రిటీష్ కాలం నాటిది. ఇప్పటికీ ప్రపంచం వేగంగా ముందుకెళుతున్నా విద్యా సంస్కరణ విషయంలో మాత్రం భారత్ స్వాతంత్ర్యానికి ముందే నిలిచిపోయింది. ఇదంతా ఒట్టి మాటలు కాదు, మార్పు కావాలంటూ చాలా మంది మ్నెత్తుకుని చెబుతున్న నిజాలు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, స్టేట్.. సిలబస్ ఏదైనా పిల్లల్ని పేదలుగా మార్చేస్తున్నాయనేది నెట్టింట అసలు వాదన. తాజాగా భారత విద్యా వ్యవస్థపై అనలిస్ట్ కామెంట్స్ అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో స్కూల్స్ పిల్లలకు సంపదకు అవసరమైన సరైన స్కిల్స్ అందించటంలో పూర్తిగా విఫలం అవుతున్నాయని హైదరాబాదుకు చెందిన ఆర్థిక విశ్లేషకతుడు హార్థిక జోషి విమర్శించారు. స్కూల్స్ పిల్లలను భావి భారత వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దకుండా ఉద్యోగులను ఉత్పత్తికి కేంద్రాలుగా మారాయన్నారు. సాంప్రదాయంగా వస్తున్న ఆర్థిక విద్య ప్రజలను హాయిగా పేదలుగా ఉండేలా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు జోషి.

ప్రస్తుతం ఉన్న స్కూల్స్ పిల్లలకు ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సురక్షితంగా ఎలా ఉండాలి.. రూల్స్ ఫాలో అవుతూ ఎలా బతకాలనే విషయాలను మాత్రమే నేర్పిస్తోందన్నారు. సంపదను






ఎలా సృష్టించాలి, నలుగురికి ఎలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించాలనే స్కిల్స్ నేర్పించటం లేదన్నారు. వడ్డీ లెక్కల కోసం పొదుపు, బడ్జెటింగ్ అంశాలు నేర్పించే స్కూల్స్.. అసలైన ఇన్వెస్ట్మెంట్, ఎంటర్ ప్రెన్యూర్షిప్, నెగోషియేషన్ స్కిల్స్ అందించటంలో విఫలం అవుతున్నాయని అన్నారు జోషి. అసలైన వెల్త్ బిల్డింగ్ రిస్క్ ను అర్థం చేసుకోవటంలోనే ఉంటుందని జోషి చెబుతున్నారు. రిస్క్ తప్పించుకోవటానికి కంఫర్ట్ జోన్లలో జీవించటానికి చేసే పనులు జీవితంలో ఎదగటానికి అవరోధాలుగా మారతాయన్నారు. ప్రజలు తమకోసం డబ్బు పనిచేసేలా చేయాలి కానీ.. ప్రతినెల ఈఎంఐలు, బిల్లులు కట్టడానికి మాత్రమే డబ్బు సంపాదించేలా బ్రతక్కూడదని జోషి సూచించారు. అసలు యజమానిలా ఆలోచించేలా స్కూలింగ్ లేదని.. ఏది చదివితే ఏ ఉద్యోగం వస్తుంది, దానికి ఎంత జీతం ఇస్తారు అనే బానిస ధోరణిని మాత్రమే స్కూల్స్ నేర్పిస్తున్నాయని జోషి చెప్పారు. అసలు వస్తున్న ఆదాయాన్ని ఎలా ఉపయోగించాలి. దాని దేనికి ఎంత అలకేట్ చేయాలి, ఎంత దాయాలి.. దాస్తే ఎక్కడ ఎలా దాయాలి అనే విషయాలను ఫైనాన్షియల్ లిటరసీ కింద నేర్చుకోవాలన్నారు. దీనిని విస్మరించి స్వేచ్ఛగా వచ్చిన జీతంతో జీవితం గడిపే విధంగా తీర్చిదిద్దటం మానేయాలని జోషి అభిప్రాయపడ్డారు. కేకు కొనుక్కోవటం కాదు బేకరీకి ఓనర్ ఎలా అవ్వాలనే ఆలోచన వచ్చే స్థాయికి విద్య మారాలన్నారు.

# ఈ సారి ఫైనల్‌కు ఆ ఇద్దరూ రావాలి.. కానీ అతడే గెలవాలి: విరాట్ కోహ్లీ





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, టెన్నిస్ లెజెండ్ నోవాక్ జొకొవిచ్ మధ్య మంచి ఫ్రెండ్ షిప్ ఉంది. వీరిద్దరూ కలవకపోయినా 2024 జనవరిలో వీడియో ద్వారా వీరు గతంలో మాట్లాడుకున్నారు. కోహ్లీ వన్డేల్లో 50వ సెంచరీ చేసినప్పుడు కూడా జొకోవిచ్ తన ఇన్‌స్టా స్టోరీలో జొకోవిచ్ అభినందనలు తెలిపాడు. అంతేకాదు కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్క్రెడిబుల్ ఇన్నింగ్స్" అని జొకోవిచ్ ప్రశంసించాడు. ఇక వీరిద్దరి మధ్య ఉన్న స్పెషల్ బాండ్ కొనసాగుతోంది.

ప్రస్తుతం ఇంగ్లాండ్ లో ప్రతిష్టాత్మక వింబుల్డన్ టోర్నీ జరుగుతుంది. సోమవారం (జూలై 7) 24 గ్రాండ్ స్లామ్స్ వీరుడు నోవాక్ జొకోవిచ్ వింబుల్డన్ మ్యాచ్ చూడడానికి విరాట్ కోహ్లీ, అతని భార్య అనుష్క శర్మతో కలిసి హాజరయ్యారు. సెంటర్ కోర్ట్ రౌండ్ ఆఫ్ 16లో జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో డి మినౌర్‌పై 1-6, 6-4, 6-4, 6-4 తేడాతో జొకోవిచ్ విజయం సాధించాడు. ఈ మ్యాచ్ లో వెనకపడినప్పటికీ జొకోవిచ్ పుంజుకున్న తీరు కోహ్లీకి బాగా నచ్చింది. దీంతో మ్యాచ్ తర్వాత జొకోవిచ్ ను కోహ్లీ ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. అద్భుతమైన మ్యాచ్.. ఇలాంటి మ్యాచ్ లు జొకోవిచ్ కే సాధ్యమంటూ కోహ్లీ తన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేసాడు.మ్యాచ్ తర్వాత కోహ్లీ జొకోవిచ్ తో ఉన్న ఫ్రెండ్ షిప్ పై స్పందించాడు. " నేను కొంతకాలంగా నోవాక్‌తో టచ్‌లో ఉన్నాను.

మేము ఒకరికొకరం మెసేజ్ లు చేసుకుంటాం. ఈ వింబుల్డన్ ఫైనల్స్ లో నోవాక్, కార్లోస్ ఫైనల్స్‌లో ఉండాలని నేను కోరుకుంటున్నాను. బహుశా నోవాక్ ఈ టైటిల్ గెలవాలని కోరుకుంటున్నాను. టైటిల్ సాధిస్తే జొకోవిచ్ కెరీర్ లో ఇది అత్యంత గొప్ప విషయం అవుతుంది. అతను అన్ని జనరేషన్స్ లో గొప్పవాడు. ప్రస్తుతం నంబర్ వన్ కాకపోయినా, అత్యధిక గ్రాండ్ స్లామ్స్ సాధించిన వ్యక్తి. అతను ఫైనల్స్‌లో కార్లోస్‌తో ఆడాలని మరియు అతను గెలవాలని నేను నిజంగా కోరుకుంటున్నాను". అని కోహ్లీ చెప్పుకొచ్చాడు.

ఆగస్టు నెలలో బంగ్లాదేశ్ తో జరగనున్న వన్డే సిరీస్ వాయిదా పడడంతో కోహ్లీ టీమిండియా తరపున అక్టోబర్ 19 న ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా టీమిండియా 3 వన్డేలు ఆడనుంది. మరోవైపు డి మినౌర్‌పై నాలుగో రౌండ్ లో గెలిచిన జొకోవిచ్.. వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాడు. క్వార్టర్ ఫైనల్ లో తబిలోతో జొకోవిచ్ తలపడాల్సి ఉంది.

# ఇంగ్లాండ్ బిగ్ స్కెచ్.. టీమిండియాను బోల్తా కొట్టించడానికి గ్రీన్ పిచ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ పర్యటనలో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య గురువారం (జూలై 10) నుంచి మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. లండన్ వేదికగా ప్రతిష్టాత్మక ఐకానిక్ లార్డ్స్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గెలిచి ఇంగ్లండ్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిన టీమిండియా అదే ఊపును మూడో టెస్టులోనూ కొనసాగించాలని కోరుకుంటుంది. రెండో టెస్టుకు దూరమైన బుమ్రా తిరిగి రావడంతో ఈ మ్యాచ్ లో టీమిండియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మరోవైపు ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గ్రీన్ పిచ్ తయారు చేసి ఏకంగా నలుగురు స్పెషలిస్ట్ సీమర్లతో బరిలోకి దిగనున్నట్టు సమాచారం. రెండో టెస్టులో ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో ఉన్న ఇంగ్లాండ్ మూడో టెస్ట్ కోసం గట్టి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. లార్డ్స్ టెస్ట్ కోసం ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే గ్రీన్ పిచ్ తయారు చేస్తున్నట్టు సమాచారం. తొలి రెండు టెస్టుల్లో ఫ్లాట్ వికెట్లు తయారు చేసిన ఇంగ్లాండ్ భారత బ్యాటర్లను ఆపడంలో విఫలమయ్యారు. దీంతో మూడో టెస్టుకు మాత్రం బౌలింగ్ పైనే దృష్టి పెట్టింది. క్యూరేటర్లు గ్రీన్ పిచ్ తయారు చేసి ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా పిచ్ ను మారుస్తున్నారు. ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ రిక్వెస్ట్ చేయడంతో క్యూరేటర్లు పేస్ బౌలింగ్‌కు సరిపోయే వికెట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

పిచ్‌పై ఎక్కువగా గ్రాస్‌ను ఉంచినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్లు అందుబాటులో ఉండడంతో

ఈ మ్యాచ్ లో భారత బ్యాటింగ్ కు పెద్ద పరీక్ష ఎదురు కానుంది. ఒకవేళ గ్రీన్ పిచ్ అయితే టీమిండియా సైతం నలుగురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. సుందర్ స్థానంలో బుమ్రా జట్టులోకి రానున్నాడు. సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ కృష్ణ, బుమ్రా లు భారత ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకుంటారు. రెండో టెస్టులో బాగా ఆడినప్పటికీ.. పిచ్ ను దృష్టిలో పెట్టుకొని సుందర్ పై వేటు పడక తప్పదు.

# ఆస్ట్రేలియా టూర్‌కు ఇండియా.. నాలుగు నెలలకు ముందే టికెట్స్ ఖతం







**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ తో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ టీమిండియా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సిరీస్ ఆడేందుకు బంగ్లా బోర్డు సిద్ధంగా ఉన్నప్పటికీ టీమిండియాను పంపేందుకు భారత కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈ సిరీస్ సెప్టెంబర్ 2026 కు వాయిదా పడింది. బంగ్లాతో సిరీస్ పోస్ట్ పోన్ కావడంతో భారత్ తర్వాత ఆడబోయే సిరీస్ గురించి చర్చ మొదలైంది. ముఖ్యంగా వన్డే, టీ 20 సిరీస్ పై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే టీమిండియా వైట్ బాల్ సిరీస్ కోసం మరో నాలుగు నెలలు ఎదురు చూడాల్సిన పరిస్థితి.

టీమిండియా తమ తదుపరి వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో ఈ మెగా సిరీస్ ప్రారంభమవుతుంది. భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించడానికి ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నప్పటికీ ఈ సిరీస్ క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉండడం విశేషం. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూా%) ఇప్పటికే ఎనిమిది మ్యాచ్‌లకు 90,000 కంటే ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయ్యాయి. సిడ్నీలో జరగబోయే మూడో వన్డేతో పాటు కాన్‌బెర్రాలో జరిగే తొలి టీ20కి టికెట్స్ పూర్తిగా అమ్ముడయ్యాయనని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది. మెల్ బోర్న్, గబ్బాల్లో జరగబోయే టీ20 మ్యాచ్ కు సైతం ఎక్కువగా టికెట్స్ అమ్ముడు పోయాయయని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. %జూా% ప్రకారం, ఇప్పటివరకు అమ్ముడైన టిక్కెట్లలో 16 శాతానికి పైగా భారతీయ అభిమానుల సంఘాలు కొనుగోలు చేశాయి. 2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది.అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. కోహ్లీ, రోహిత్ లను ఇకపై ఆస్ట్రేలియాలో చూడబోతున్నాం. 2027లో సౌతాఫ్రికా వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ కు వీరిద్దరూ ఆడి తమ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుంది.

# సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా దూసుకెళ్తున్న అనిల్!

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి లైనప్ చాలా సాలిడ్ గా ఉంది. ఓ వైపు యంగ్ డైరెక్టర్ వశిష్టతో సోషియా ఫాంటసీ డ్రామాగా విశ్వంభరను చేస్తున్న చిరూ, మరోవైపు టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది వెంకీతో కలిసి సంక్రాంతి కి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న అనిల్, ఇప్పుడు మెగాస్టార్ తో సినిమా చేస్తున్నారు.

అసలే అనిల్ రావిపూడికి మంచి కామెడీ సినిమాలు తీసి



ఆడియన్స్ ను అలరిస్తారని పేరుంది. ఇప్పుడు అతనికి చిరంజీవి లాంటి కామెడీ టైమింగ్ ఉన్న హీరో దొరికితే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంచి చెప్పనక్కర్లేదు. చిరూ కెరీర్ లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే అనిల్ రావిపూడి రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేశారు. ఇప్పుడు మెగా157కు సంబంధించిన మూడో షెడ్యూల్ కు మేకర్స్ ప్లాన్ చేశారు. అందులో భాగంగానే జులై 8న మెగా157 మూడో షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభం కానుంది. హైదరాబాద్ లో కొన్ని రోజుల షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ కేరళకు వెళ్లనుందని తెలుస్తోంది. జులై 22కు మెగా157 మూడో షెడ్యూల్ ను పూర్తి చేయనున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఫిల్మ్ మేకింగ్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అని పేరున్న అనిల్ రావిపూడి మెగా157ను మరింత స్పీడుగా తెరకెక్కిస్తున్నారు. అలా అని క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని తెలుస్తోంది. తన గత సినిమాల కంటే మెరుగ్గా ఈ సినిమాను క్వాలిటీతో తెరకెక్కిస్తున్నారు అనిల్ రావిపూడి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మెగా157ను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.



నర్గీస్ ఫక్రీ నలుపు రంగులో కలర్ ఫుల్ కలకలం రేపుతోంది



మీనాక్షి చౌదరి సిల్వర్ డ్రెస్‌లో అదరగొట్టింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com